తెలంగాణపై కేంద్రం వివక్ష : జీవన్‌రెడ్డి


మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 20 ఆగస్టు, 2025 | పేజీలు :08

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

ప్రభుత్వం సరఫరా చేసే మందులపై అవగాహన కల్పించాలి
ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**




**ప్రజాపక్షం/కరీంనగర్:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు. గంగాధర పీహెచ్ సీలో 28 ప్రసవాలు జరగడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తిచేస్తూనే రెండవ స్క్రీనింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. చాలా మంది మహిళలు రెండవ సారిఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. చాలా మంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేట్ గా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏఎన్ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలని అన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వాసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**ఎల్‌ఎంపి సర్వే**

సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలుప్రభుత్వాసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయూష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి ఎన్ ఆర్‌సీకి రిఫర్ చేయాలన్నారు. టిబీ పరీక్షలు పెంచాలని టిబీనిర్మూలన అధికారిని ఆదేశించారు. టిబి వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్షకు పంపాలని పీహెచ్ సీ వైద్యులను ఆదేశించారు. వైద్యసేవల్లో ముందు వరుసలో నిలిచిన మెహతాజ్ ఖానా పీహెచ్ సీ వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా,ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత,పిహెచ్ సీ వైద్యులు పాల్గొన్నారు.


2 లో

కమాన్ పూర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్

ఘనంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం


4 లో



అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే


2 లో

# కమాన్ పూర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం /పెద్దపల్లి :** కమాన్ పూర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు అని, స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బిజెపి నాయకుల కపట దీక్ష పేరుతో నాటకం ఆడుతున్నారని కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ఎస్ అన్వర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబెల్ రాజ్ కుమార్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఇప్పటికే మండలంలో మెజారిటీ గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మెజార్టీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది మీకు తెలికపోవడం సిగ్గుచేటు అన్నారు. తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం పాత భవనాన్ని తొలగిస్తున్న పనులు మీ కళ్ళకు కనబడటం లేదా... అని ప్రశ్నించారు. కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుంచి పెంచికల్ పేట రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నాలుగు కోట్లు కేటాయించగా టెండర్ పూర్తి అయిందని, ఇప్పుడు వర్షాలు పడుతుండటంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతున్నదని, దీనిపై రాజకీయమా కాదా అన్నారు.మరాజాపూర్ లోని మంగపేట బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల ఐదు లక్షలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. కమాన్ పూర్ పెద్దగా ఉన్న మండలాన్ని మూడు ముక్కలు చేసింది ఎవరో మీకు తెలియదా..? తప్పు వారు చేస్తే మాపై నిందలా..! అని మండిపడ్డారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా ఉండి మండలాన్ని మూడు ముక్కలు చేసినప్పుడు బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. తనను కమాన్ పూర్ జడ్పిటిసి గా గెలిపిస్తే పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ అయ్యి కమాన్ పూర్ మండలాన్ని రాష్ట్రంలోనే మోడల్ మండలంగా చేస్తానని పుట్ట మధు చెప్పి తట్టెడు మట్టి కూడా పోయలేదని మండిపడ్డారు. మరి ఇన్ని రోజులు మీ నోర్లు మూతపడ్డాయని ధ్వజమెత్తారు. త్వరలోనే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుంచి శ్రీపాద విగ్రహం వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టుతామని, ఆ దిశా మన మంత్రి శ్రీధర్ బాబు చర్యలు చేపట్టాలని తెలిపారు.టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండలాన్ని చిన్న భిన్నం చేసిన బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదని, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారు కాబట్టే పదేళ్ల నోరు నిలపలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కపట దీక్షలు మాని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, ఏఎంసి డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మాజీ కో ఆప్షన్ ఎండి. ముస్తాక్, కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, నవనూరి నర్సాగౌడ్, చాట్ల రాయమల్లు, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, గఫూర్‌పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన గిరిజనులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో దర్తీ అభజన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్, ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జుగా పథకంలో భాగంగా ఆది కర్మ యోగి కార్యక్రమాల ద్వారా జిల్లాలోని 12 మండలాలలోని 102 గ్రామాలలో ఉన్న గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతీ గిరిజన కుటుంబానికి చేరే విధంగా బ్లాక్ స్థాయి (మండల) మాస్టర్ ట్రైనర్లు, గ్రామస్థాయి శిక్షకులు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం గ్రామసభలు నిర్వహించి కార్యచరణ రూపొందించాలని, ప్రతీ గ్రామంలో నివహించే గ్రామ సభలో గ్రామాలలో పనిచేసే ప్రతీ శాఖకు సంబందించిన సిబ్బంది, స్వయం సహాయ సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతీ గ్రామ సభలో ముఖ్యంగా పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, విద్యుత్, విద్యా శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవితో పాటు పలు శాఖల జిల్లా అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మి నారాయణ, పర్యటక శాఖ అధికారి అశోక్, మాస్టర్ ట్రైనర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇళ్ల పరిశీలన

**ప్రజాపక్షం/కొల్చారం:** వారం రోజులుగా ఎడతెరపి లేకుండా విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాలతో కూలిపోయిన నివాస గృహాలను అధికారులు పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని రాంపూర్, పైతర గ్రామాలలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా లు పర్యటించి వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను పరిశీలించి వాటి పూర్తి వివరాలను సేకరించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసం ఉండకుండా కొద్ది రోజులపాటు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. వర్షాల కారణంగా పడిపోయిన ఇళ్లకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది తిరిగి కూలిపోయిన ఇల్లుల ఆధారాలు నమోదు చేసుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో మండల స్థాయి టిఎల్ఎం మేళా

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం బోధన అభ్యసన సామాగ్రి (టిఎల్ఎం) మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ కోట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రి వినియోగంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. అదే విధంగా మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని 91 పాఠశాలల ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొన్నారని, వారిలో పది మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఏఓ జాడి దేవాజి, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అనురాధ బాయి, ప్రమీల, వెంకట రాజయ్య, చంద్రశేఖర్, అమరేందర్ రెడ్డి,రవీందర్, మండల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌పై సన్నాహక సమావేశాలు

### జిల్లా ప్రధాన, న్యాయమూర్తి, జిల్లా న్యా యసేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి.రమేష్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం సెప్టెంబర్ 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం ఈనెల 21వ తేది సాయంత్రం 5 గంటలకు పోలీసు శాఖ అధికారులకు, 22వ తేదీ సాయంత్రం 5 గంటలకు బార్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, పానల్ అడ్వకేట్లు, భీమా సంస్థల ప్రతినిధులతో జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవనంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యా సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్ భూ సమస్యల కేసులు, వివాహం, కుటుంబ సంబంధ కేసులు, మోటర్ వెహికల్ ప్రమాద కేసులు, ఎన్ఐ యాక్ట్, చిట్ ఫండ్,చెక్ బౌన్స్ కే సులతో పాటు ఇతర కాంపౌండబుల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించేందుకు అందరూ సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు.

## పులిమామిడి రాజుకు పరామర్శ

**ప్రజాపక్షం/ సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సంగారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే కంటెస్టెంట్అభ్యర్థి పులిమామిడి రాజును సదాశివపేటలో రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించారు. ఇటీవల పులిమామిడి రాజు మాతృమూర్తి పులిమామిడి బాగమ్మమృతి చెందింది. పులిమామిడి రాజును ఆయన కుటుంబసభ్యులను బండాప్రకాష్ పరామర్శించిసంతాపాన్నితెలిపారు.బండా ప్రకాష్ పులిమామిడి బాగమ్మ చిత్ర పటానికి నివాళులర్పించారు.డిప్యూటీ ఎంఆర్ఓ బాల్‌రాజ్, ఆర్ఐ గంగాధర్, మామిళ్ల రాజేందర్ పట్నం మాణిక్యం, ముదిరాజ్, సంఘం నాయకులున్నారు.

# గోకులాష్టమి వేడుకలు

**ప్రజాపక్షం/ సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మంగళవారం ఉదయం నుండి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మ వేషాధారణలో అలరించారు. ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ ఈవో వి. అనుష. వారు మాట్లాడుతూ నేటి తరం యువకులకు రేపటి తరం చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలు, శ్రీకృష్ణ పరమాత్ముని లీలలు, శ్రీకృష్ణ పరమాత్ముడు చిన్నతనం నుంచి అనేక లీలలు చూపించారని ఆయన చూపిన ప్రతి లీలలు ఏదో ఒక పరమాత్మ దాగి ఉండి లోకానికి మేలు చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనిస్తూ గోమాతను పూజించాలని, మన సంస్కృతికి అద్దం పట్టే పండుగలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఆలయంలో గోకుల అష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మధురమైన భజనలు, కీర్తనలతో దేవాలయం దైవ నామస్మరణతో మార్మోగింది, అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, ఎస్సై రాజు, ఆలయ ధర్మకర్తలు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, కిష్టయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు కొల శ్రీనివాస్, బొడ్డపల్లి రాజన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, బిజెపి మండల మండల పార్టీ అధ్యక్షుడు రెంటం జగదీష్, డైరెక్టర్లు, మాజీ వార్డు సభ్యులు, నాయకులు,అర్చకులు, ఆలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/రేగోడ్:** మెదక్ జిల్లా రేగోడ్‌లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువు కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా అడిషన్ కలెక్టర్ మంచ్ నాగేష్ అన్నారు సోమవారం రేగోడ్ మండలంలోని కొండాపూర్ జగిర్యల చెరువు అలుగు నీటిని పరిశీలించారు నీరు రోడ్డుపై ప్రవహిస్తుడడంతో అటుగా వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. రేగోడ్ మండలంలోని 10 నివాస గృహాలు పాక్షికంగా కూలిపోవడంతో సర్వే చేస్తున్నామని అన్నారు తాసిల్దార్ దత్తారెడ్డి వివరించారు. ఇరిగేషన్ డిప్యూటీ ఏఇ రోహిణి ఎఈ రఘపతి తాసిల్దార్ దత్తారెడ్డి ఆర్ ఐ ఫిరోజ్ ఉన్నారు.

## అభివృద్ధికి సిఎంను అడిగి రూ.200 కోట్లు తెస్తా..

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా అడిగి రూ. 200 కోట్ల నిధులు తీసుకు వస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అధికారులతో సెక్రటేరియట్ లతో జగ్గారెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీలో మిషన్ భగీరథ వాటర్ పిల్టర్ కావడం లేదని, సరిపడ నీరు రావడం లేదన్నారు. సదాశివపేట మున్సిపాలిటీలో కొత్త కాలనీలు వచ్చాయని జనాభా పెరిగిందని ఆ స్థాయిలో నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఎటిగడ్డ సంఘం వద్ద పిల్టర్ బెడ్ సదాశివపేట శివారులో ఇంటెక్, వెల్ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. ఏటి గడ్డ సంఘం బదులుగా నేరుగా సింగూరు నుంచి నీటిని తరలిస్తే ఉపయోగం ఉంటుందని అధికారులు సూచించారు.

## హుస్నాబాద్ గద్దర్ మేర మల్లేశం పోరాటం చిరస్మరణీయం

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :**తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేఖంగా ధైర్యసాహసంతో పేదల కోసం పోరాడిన యోధుడు హుస్నాబాద్ ప్రాంత గద్దరు గూడురు ( మేర) మల్లేశం పోరాటం మరువలేనిదని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి పేర్కొన్నారు. మంగళవారం జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన అయన వర్ధంతి కార్యక్రమానికి లింగమూర్తి అతిథిగా హాజరై అయన చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. అయన మాట్లాడుతూ ఆ రోజుల్లో అశువుగా పాటలు పాడి గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యం పరిచారని అన్నారు. వెట్టిచాకిరికి, భూ స్వాములకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన ఘనత కేవలం మేర మల్లేశం కే దక్కిందని అన్నారు. ఎంతో మంది కరుడుగట్టిన పెత్తాందార్లను గడగడలాడించిన పోరాటయోధుడిగా పేదల గుండెల్లోల చిరస్థాయిగా నిలిచిపోయిన మల్లేశంను హుస్నాబాద్ ప్రజలు మరువరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదెపాక రవిందర్, ముక్కెర సంపత్, కొయ్యడ కొంరయ్య, మేర మల్లేశం కూతురు గూడురు అమరావతి, వడ్డెపల్లి మల్లేశం, ప్రజాకవి గడిపె బాలు, జె అంజనేయులు, కె అశోక్, రాజశేఖర్, కవి లక్ష్మన్, రూప్‌సింగ్‌లు పాల్గొన్నారు.

# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

## ము.కా.స రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాద్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాద్యునిగా, మచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాద్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు.



రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసా ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు,దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎంఎఎం) 2025 సంవత్సరం 2026 గాను సన్న, చిన్న కారు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలను అందజేయను ఉన్నారన్నారు. అందులో భాగంగా చేతి పంపులు,పవర్ స్ప్రేయర్, రోటోవేటర్,సీడ్ కంఫర్టి డ్రిల్,పవర్ టిల్లర్ కల్టివేటర్,బ్రష్ కట్టర్, స్ట్రాబెయిలర్ ,పవర్ విడర్ కేటాయించడం జరిగింది. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో తీసుకొని వ్యవసాయ విస్తరణాధికాలను సంప్రదించాలని, అలాగే ట్రాక్టర్ తో నడిచే పరికరాలు కావలసిన రైతుల పేరిట సంబంధిత వాహనం ఆర్సి పేపర్లు ఉండాలని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలు తెలిపారు.

# కావేరీ సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** కావేరీ సీడ్స్ యజమాని భాస్కర్ రావుతో పాటు కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కావేరీ సీడ్స్ మేల్ ఫిమేల్ (హైబ్రిడ్) వరి ధాన్యాన్ని కావేరీ సీడ్స్ కంపెనీ ఆర్గనైజర్ల ద్వారా గ్రామాలలో రైతులకు వేలాది ఎకరాల వరి సీడ్ ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో ఆర్గనైజర్లు కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పే దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75 నుంచి 85 వేల రూపాయల వరకు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చినప్పటికీ అనేక మందికి వేలాది ఎకరాల్లో కంపెనీ చెప్పి దిగుబడి రాలేదన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా కంపెనీ ప్రతినిధులు, ఆర్గనైజర్లు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఒక ఎకరానికి 75 నుంచి 85 వేల రూపాయల వరకు ఇవ్వాల్సి ఉండా ఐదు నెలలు గడిచినా ఇవ్వకుండా తిప్పుకుంటుండడంపై మండిపడ్డారు. ఆందోళన చేస్తే కనీసం రైతులతో మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. కావేరీ సీడ్స్ యాజమాన్యం చెప్పిన అగ్రిమెంట్ ప్రకారం వెంటనే డబ్బులు ఇవ్వాలని, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కావేరీ సీడ్స్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని సంపత్‌రావు హెచ్చరించారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణం లోని స్ఫూర్తి మానసిక వికలాంగుల స్కూల్ లో లక్ష్య పాఠశాల చైర్మన్, ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి, ప్రముఖ న్యాయవాది డాక్టర్ ముస్తాక్ అలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్మిన్ ఇంచార్జ్ తబ్రేజ్ ఖాన్ మాట్లాడుతూ రానున్న రోజులలో ముస్తాక్ అహ్మద్ మరెన్నో పదువులు పొందాలని, విద్యార్థుల కు నాణ్యమైన విద్య ను అందిచడంలో ముందు ఉండాని ఆకాంక్షించారు. ఆయన జన్మదినం సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగులలో కేక్ కట్ చేసి,పండ్లను పంపిణి చేయడం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గున్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపి దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/జమ్మికుంట:**ఎన్ఎస్‌యుఐ జాతీయ, రాష్ట్ర శాఖల ఆదేశాల మేరకు మంగళవారం జమ్మికుంటలో ఆర్ఎస్ఎస్, బిజెపి దిష్టిబొమ్మలను , ఎన్‌సిఇఆర్‌టి వక్రీకృత మాడ్యూల్స్‌ను దహనం చేశారు. ఈ సంధర్భంగా ఎన్ఎస్‌యు కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్‌సిఇఆర్‌టి ఇటీవల విడుదల చేసిన కొత్త చరిత్ర మాడ్యూల్‌లో భారతదేశ చరిత్రను వక్రీకరించి పాక్షికంగా చూపించడం విధ్యార్థుల సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎన్‌సిఇఆర్‌టి వెంటనే ఈ పాక్షిక, ద్వేషపూరిత మాడ్యూల్స్‌ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. చరిత్రలో వాస్తవాలను మాత్రమే బోధించాలని, ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలను బలవంతంగా రుద్దకూడదన్నారు. విధ్యార్థుల భవిష్యత్తుతో ఆర్ఎస్ఎస్, బిజెపి రాజకీయాలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు అజ్మత్, సమీర్, జియ ఉల్ అలీ, చరణ్, బబ్లు, శ్రీనాథ్, కిరణ్, సురేష్, అనిల్, రాజేష్, విధ్యార్థులున్నారు.




## కొండా సురేఖ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను దేవస్థాన చైర్మన్ ఇంగిలె రామారావు ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అర్చన, కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం, ఫజల్ రెహమాన్, రమే ష్, తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,సతీష్,లింగయ్య,రాజుతదితరులున్నారు.

# ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేక సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** ఈనెల 24న వరంగల్ లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఆపరేషన్ కగార్ కు వ్యతిరేక సభను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ సభ ద్వారా ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఆదివాసీల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. 1/70 చట్టాన్ని అమలు చేయాలని, అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశ సంపద అందరిదని, కేవలం కార్పొరేట్లది కాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యాయవాది ముక్కెర రాజు, సొల్లు బాబు, ఆర్టీసీ నాయకులు మార్త రవీందర్, ఠాగూర్ సింగ్, ప్రభాకర్, న్యాయవాదులు తాళ్లపల్లి కుమారస్వామి, బండి రమేష్, భారత్ బచావో నాయకులు సత్తిరెడ్డి, సదానందం, మహేందర్ రెడ్డి, అలాగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు అరల్లి మల్ల గౌడ్, అయిందాల అంజన్న,గొల్లూరి ప్రవీణ్ కుమార్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సభకు ప్రజలు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, రైతులు,మహిళా,దళితసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు

## టిజిఎంఎస్‌స్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కేసరి డాక్టరేట్



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ గవర్నమెంట్ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ, దర్యాపూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ హైదరాబాద్‌లో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84.వ కాన్వొకేషన్ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ పట్టా పొందారు.ఈ డాక్టరేట్ పట్టాను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ ప్రధాన అతిథిగా హాజరై డాక్టర్ సంతోష్ కుమార్ కి ప్రదానం చేశారు. టీజీఎంఎస్,దర్యాపూర్ ప్రిన్సిపాల్ గా ఆయన పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం, ఉపాధ్యాయుల శిక్షణా ప్రమాణాల పెంపులో విశేష పాత్ర పోషిస్తూ ఆదర్శవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.ఈ సత్కారం టీజీఎంఎస్–దర్యాపూర్ పాఠశాలకు మాత్రమే కాకుండా మొత్తం ఉపాధ్యాయ వర్గానికీ, రాష్ట్ర విద్యా శాఖకీ గర్వకారణంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ను దేవ్ వర్మ, ఓయూ వీసీ ఎం కుమార్ ప్రొఫెసర్ ఫ్యాకల్టీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లోక కల్యాణం కోసం సామూహిక కుంకుమార్చన.



**ప్రజాపక్షం/ వేములవాడ:** విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం, దేశ రక్షణ,హిందూ సంఘటన కోసం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో సామూహికంగా సింధూర కుంకుమ అర్చన నిర్వహించడం జరిగిందని గుమ్మల సత్యం పేర్కొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా శోభారాణి తెలంగాణ సామాజిక సమత మాట్లాడుతూ మహిళలు సామూహికంగా పూజలు చేయడం వల్ల హిందూ ఐక్యత లభిస్తుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో సుమారు 750 మంది మహిళలు భక్తి చేతులతో లలితా సహస్రనామాలు పారాయణం చేసుకుంటూ కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్, కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ ,తెలంగాణ గోరక్ష సభ్యులు ఊట్నూరి రాధాకృష్ణన్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షులు స్వరూప రాణి కరసేవకులు ఘర్షకుర్తి వెంకన్న ,గడప కిషోర్ రావు, నాగుల రాములు,గౌరీశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చీకోటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



**ప్రజాపక్షం/ముత్తారం :** యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా మొగిలి శ్రీనివాస్ ని యాదవ కులస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో మంగళవారం యాదవ కులస్తుల, యాదవ కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ సంఘం ఎన్నికల్లో శ్రీనివాస్ తో పాటు కట్టేకొల్ల పెద్ద మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్, పెద్ద మల్లయ్య ను యాదవ కులస్తుల అధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో యాదవ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న యాదవ కులస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవ సంఘం అభివృద్ధికి తాను కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్‌లోని అల్ఫోర్స్ జెన్ నెక్ట్స్ మైదానంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సంధర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలో ఫోటోగ్రఫీకి చాలా ప్రత్యేకత ఉందన్నారు. ఫోటోగ్రఫీ ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించవచ్చని తెలిపారు. ఫోటోగ్రఫీ వృత్తి ద్వారా ఆనందంతో పాటు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు పొందిన వృత్తి అని గుర్తు చేశారు. తద్వారా గడిచిన రోజుల విషయాలను సమగ్రంగా తెలుసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. వ్యవహార శైలిని సైతం పెంపొందించే లక్షణం ఫోటోగ్రఫీకి ఉందన్నారు. సమాజానికి అన్ని వేళల్లో విశిష్టంగా సేవలందిస్తున్న పలు దినపత్రికలు ఫోటోగ్రాఫర్లను వారు సన్మానించారు. ఎండి షుకూర్, గుంటపల్లి స్వామి, బాలకిషన్ రావు, జనార్ధన్, మోసీం, శ్రీధర్, జి.కిరణ్, రంజిత్, యు.దామోదర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విధ్యార్థులున్నారు.



**వేములవాడ:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము సందర్భంగా మంగళవారం వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపిగుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకుని చిత్రాలుగా అందించి మాచిన్నతనం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న వీరు ఎన్నో మధురమైన అనుభూతులను అందించే విధంగా ఫోటోలు తీసి అందించారని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేములవాడ పట్టణ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబుజానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మరియు మ్యాన భూమయ్య ను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, తోట రాజు, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీధర్, సగ్గు రాహుల్ మరియు సీనియర్ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.



**వీణవంక:**వీణవంక మండల ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సంగె మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఫోటోగ్రఫీ పితామహుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది, నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియోగ్రఫీ అని కొనియాడారు.సీనియర్ ఫోటో గ్రాఫర్ మోహన్, మాజీ ఉపాధ్యక్షుడు కంకల రమేష్, ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, కార్యదర్శి గాజుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు దేవరాజు, స భ్యులు శ్రీనివాస్, సంతోష్, శ్యామ్, దయ, నాని, సాయికుమార్, కిరణ్, శ్రావణ్, సునీల్, సందీప్, పవన్, సుమన్ తదితరులున్నారు.



**చొప్పదండి:**చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్స్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఫోటో గ్రాఫర్లకు సన్మానం చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాకర్స్ అసోసియేషన ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న బెంచీలకు ఒక బెంచ్‌కు కావాల్సిన డబ్బులను ఫోటోగ్రాఫర్ అసోసియేషన అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ గౌడ్, యూనియన్ సభ్యులు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి అంజయ్యకు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు కొల్లూరి ఆనందం, సిరిపురం రాజు, దూస రాము, రాజేష్ పవర్, నరేష్, దండె లింగన్న, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుమల్ల మహేష్, కోశాధికారి సింహాచలం విశ్వమోహన్, ప్రచార కార్యదర్శి వడ్లూరు శశి, సభ్యులు సామల కిషోర్, తేలుకుంట వేణు, పెద్ది శ్రీనివాస్, శేఖర్, శ్యామ్, మహేందర్ తదితరులున్నారు.



**హుజురాబాద్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా హుజురాబాద్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక క్లబ్‌లో గౌరవ అధ్యక్షుడు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత జ్ఞాపకాలను గుర్తు చేసేదే ఫోటోగ్రఫీ అన్నారు. ప్రతి ఒక ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు, ఉపాధ్యక్షులు యాకుబ్ ఆలీ, కుమార్, సీనియర్ సభ్యులు రాజేందర్, శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, మురళి కమిటీ సభ్యులు రమేష్, రసూల్, అంజద్ ఖాన్, శ్రీధర్, శ్రీశైలం, రాజేష్, రాజుతో పాటు మండల ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.



**పెద్దపల్లి రూరల్ :** మంగళవారం రోజున స్థానిక నందన గార్డెన్ లో పెద్ద పల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి మండలం కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. పెద్దపల్లిఅధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాస్, కోశాధికారి ఇరుగు రాళ్ల శ్రీధర్, గౌరవ న్యాయ సలహాదారులు బొంకూరి బాబ్జి, ఉపాధ్యక్షులు పెద్దపల్లి లక్ష్మణ్, తూర్పాటి శ్రీనివాస్ ,పుట్ట సతీష్ ,దాసరి తిరుపతి,కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేశారు. 186 ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం భాగంగా కేక్ కట్ చేసి జిల్లా అధ్యక్షులుపోగుల విజయకుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్. జిల్లా కోశాధికారి అల్లం సతీష్. పెద్దపల్లి సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి జగన్. రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్. గౌరవ సలదారులు, మైదం కొము



రయ్య,తదితరులు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం చేయడం జరిగింది.

**ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండల కేంద్రంలో 186వ ఫోటోగ్రఫీ దినోత్సవం సంధర్భంగా మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనగోని రమేష్, ఉపాధ్యక్షుడు వట్టెపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పరకాల వంశీకృష్ణ, క్యాషియర్ బోయిన నవీన్ కుమార్, ఆర్గనైజర్ నేరెళ్ల భాస్కర్, మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్,తదితరులున్నారు.



**కొత్తపల్లి:**ప్రపంచ ఫోటో వీడియోగ్రాఫిక్ దినోత్సవం కొత్తపల్లి(హ) మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దూస వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొల్లారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, కోశాధికారి చిప్ప చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజమౌళి, అసోసియేషన్ సభ్యుడు పాటి కిషన్, గుండేటి సుధాకర్, నిర్మల, దూస రాజమౌళి, పెంటి సుధాకర్, గాలిపెల్లి అజయ్, బొద్దుల ప్రదీప్, నెల్లె రమేష్‌లు పాల్గొన్నారు.




**జమ్మికుంట:**జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండల కేంద్రంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మలగుడి)లో అన్నదాన కార్యక్రమం శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ కాలగర్భంలో సజీవంగా చూపించేది, నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో అన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి, సభ్యుల శ్రీధర్, పవన్, విజయగిరి రాంబాబు, రత్నకుమార్, శివ, కొక్కుల శ్రీరాములు, పంజాల గణేష్, అవినాష్, కోటగిరి కుమార్, రోహిత్, పొనగంటి విజయ్, విగ్నేష్, రాజు, వరగంటి శ్రీనివాస్, పొనగంటిరాజు,దొడ్డె అంజి, రాజనర్సింహ తదితరులున్నారు.



**గొల్లపల్లి :** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో మండల ఫోటో వీడియో అండ్ మిక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ జాకాస్ మండే డాగురే జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు రాజరత్నం సంఘ సభ్యులతో కలిసి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొనగంటి రాజరత్నం ,కార్యదర్శి సజ్జనపు జనార్ధన్, క్యాషియర్ బోడిగ గంగాధర్ ,ఉపాధ్యక్షులు గుండ తిరుపతి ,సహాయ కార్యదర్శి అల్లే ప్రవీణ్ ,ముఖ్య సలహాదారులు ,ఎండి ఖాజ మియా,సంఘ సభ్యులు తూర్పాటి రవి ,శ్రీనివాస్ ,సత్యం ,ప్రసాద్ ,కొల్లూరు స్వామి ,రమేష్ పాల్గొన్నారు.



**సారంగాపూర్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటో వీడియో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. యూనియన్ అధ్యక్షుడు పి.వినయ్ సభ్యులు మాట్లాడుతూ..ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని,ఎన్నో భావాలను ఒక చిత్రం లో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు.చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు అన్ని,ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గోప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో సెక్రటరీ అరుణ్ కోశాధికారి పి.రాజు ప్రచార కార్యదర్శి ఏ.సంతోష్ కుటుంబ భరోసా ఇంచార్జ్ వంశీ,బి.లక్ష్మణ్ డి.లక్ష్మన్, పి.నవీన్‌కుమారడి.వినోద్‌తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై నిరసన తెలిపిన ఎంపికు అభినందనలు

### సర్పంచ్‌ల మాజీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల:** తెలంగాణకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజెపి పాలిత రాష్ట్రాలకు మల్లించడంతోరాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిరసన తెలుపడాన్ని రైతులతో పాటు జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి అభినందించారు. మంగళవారం కిషన్‌రెడ్డి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రం ప్రభుత్వంమే కారణమంటూ పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం ఇవ్వడమే కాకుండా పార్లమెంట్ ముందు ఎంపీ వంశీ కృష్ణ నిరసన తెలుపడం, రైతాంగం పట్ల ఆయనుకున్న చిత్తశుద్దిని తెలియజేస్తుందన్నారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగినంత యూరియాను అందించాలని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతుల కోసం పార్లమెంట్‌లో బీజెపి ప్రభుత్వాన్ని నిలదీసిన ఎంపీ వంశీకృష్ణను రైతులు అభినందిస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. యువకుడైన ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# భీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోసిని చింతగూడ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సుమిద్ నిమసత్కర్ , ఫీల్డ్ అసిస్టెంట్ సూజర్‌లు కోరారు. మంగళవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండలంలోని చింతగూడ, చింతగూడ కోయవాగు గ్రామాల్లో భీమా పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా భీమా పథకాలకు అర్హులేఅన్నారు. ఆయా గ్రామాల ఖాతాదారులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. పిఎం జీవ్ జ్యోతి యోజన పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల వయసు కలిగిన వారు సంవత్సరానికి రూ. 436 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయల ఇన్సురెన్స్ వస్తుందని తెలిపారు. అదే విధంగా పీఎం సురక్షా భీమా యోజన కింద 18 నుండి 70 సంతవ్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే భీమా కింద రూ. 2 లక్షల వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికి కూడా వర్తిస్తుందని పథకం వివరాలు వెల్లడించారు.పథకాలను సద్వినియోగించుకోవాలని కోరారు. వీటితో పాటు అటల్ పెన్షన్ యోజన, సుకన్య సంవృద్ధి యోజన పథకాలతో పాటు సైబర్ క్రైమ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, బ్యాంకు మిత్రలు జగ్గారావు, శ్యాంసుందర్, రాజు, సిఎ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్ యూనియన్ సమావేశం



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలం మెకానిక్ యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగింది. టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు బాలిన మధు ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి గార్డెన్ ఫంక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను జిఎస్ కాల్ టాక్స్ ఆయిల్ మేనేజర్ వినయ్‌తో చర్చించి వారి ఆధ్వర్యంలో మెకానిక్ అందరికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వినయ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క మెకానిక్‌కు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. అదే వేదికపై వినయ్, అజయ్‌లకు సన్మానిం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు చాంద్, ప్రచార కార్యదర్శి ఇమ్రాన్, రంజిత్, జావిద్, రాము, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/చెన్నూరు :** ఈనెల 25న లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం గోడ ప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి ఆపరేషన్లు, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు హర్షనీయమని, కొత్తబస్టాండు సమీపంలో గల పడమటింటి కృష్ణమూర్తి ఫంక్షన్ హాలులో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సుబ్బారావు, శ్యాం పటేల్, జోన్‌చైర్ పర్సన్ లయన్ మోదుగుపురం వెంకటేశ్వర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, ఐ కార్యంపు చైర్మన్ లయన్ బెల్లంపల్లి నాగరాజా గౌడ్, కో చైర్ పర్సన్ లయన్ మాదాసు కిష్టయ్య, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ కట్ట సదానందం, ఎన్నం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించి వేతనాలు వెంటనే విడుదల చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ముందు ఆశా కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కారయకర్తలకు నేటికి జూలై నెల వేతనం రాలేదని వేతనాలు రాకపోవడంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందలకు గురవుతున్నారని అన్నారు. వెంటనే జూలై నెల వేతనాన్ని విడుదల చేసి ఆగస్టు నెల వేతనం కూడా సరైన సమయంలో అందించే విధంగా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం ఆశ వర్కర్లకు ఫిక్డ్స్ వేతనం 18 వేలు అందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్‌సి వెంటనే చెల్లించే విధంగా చూడాలని ఎఎన్ఎం, జిఎన్ఎం పై ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఆసుపత్రికి సిబ్బంది ఆయుష్మాన్ ఆయుర్వేదిక్ డాక్టర్ సతీస్, స్టాప్ నర్స్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేసి సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త లు ల క్ష్మి , శ్రీలత,శిరీష, ఆనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### టీబి అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/ముత్తారం :** టీబి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీబి అలార్ట్ ఇం డియా ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. రెండు రోజులుగా సోమవారం, బేగంపేట్ ఆస్పత్రి, సబ్ సెంటర్స్ సందర్శించారు.అలాగే మంగళవారం ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్లో టిబి ఛాంపియన్స్ తో కలిసి మాట్లాడారు. పిడబ్ల్యూటిబి వారిని కలసి మాట్లాడారు. జూన్ జూలై నెలలో చేసిన పని గురించి అడిగి తెలుసుకున్నారు.నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నయం చేయవచ్చు అని గుర్తు చేశారు.రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరూ తమడ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నివారించవచ్చున్నారు.టీబి వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ ఆత్మాభిమానంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొనెల చూడాలన్నారు.ఈ కార్యక్రమం డాక్టర్ అమరేందర్ రావు తోపాటు ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులకు సమతా సొసైటీ చేయూత



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** తిర్యాణి మండలంలోని ఉల్లిపిట్ట గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి జాడి ఆకాష్ ఉన్నత చదువులకు సమతా సొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో చేయుతనందించారు. ఆకాష్ నీట్ సూరత్కల్‌లో సివిల్ ఇంజనీరింగ్ సీటు సాధించాడని సమాచారం తెలుసుకుని సమతా సొసైటి కాగజ్‌నగర్ సభ్యులు మంగళవారం విద్యార్థి ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనంతరం అతని ఉన్నత చదువుల కోసం రూ. 15 వేల నగదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన జేఈఈ ఎంట్రాన్స్‌లో మంచి ర్యాంకు సాధించి సివిల్ ఇంజనీరింగ్‌లో సీటు పొంది మన జిల్లాలోని విద్యార్థులకు ఆదర్శప్రాయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటి ట్రెసరర్ డోంగ్రి గజానజ్, ప్రచార కార్యదర్శి దుర్గం రాంచందర్, సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన ధర్మపురి వాసులు



**ప్రజాపక్షం / ధర్మపురి :** ఉస్మానియా యునివర్సిటి పరిదిలో వివిద రకాల విభాగాల్లో పీహెచ్డి సాధించిన వారికి మంగళవారం పట్టాల ప్రధానోత్సవం నిర్వహించగా ఇరువురు ధర్మపురి పట్టణవాసులు డాక్టరేట్ సాధించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన గుండి శ్రీనివాస్ సంస్కృతంలో,రాపర్తి శ్రీనివాస్ తెలుగు ఓరియంటల్ విభాగాలలో డాక్టరేట్ పట్టా పొందారు. హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాకూర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,ఇస్రో చైర్మన్ నారాయణ, యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ మొలుగూరి కు మార్ చేతలమీదుగా పట్టాలు అందుకున్నారు. పీహెచ్డీ పట్టాలు పొందిన ఇరువురు శ్రీనివాస్‌లకు పట్టణవాసులు అభినందనలు తెలిపారు

## గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి



**ప్రజాపక్షం / ధర్మపురి :** మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మామిడాల శంకరయ్య(65) సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడు శంకరయ్య రెండు రోజుల క్రితం కాంట్రాక్టు బిల్లుల కోసం ఆదిలాబాద్ వెళ్లాడు. సోమవారం బంధువులతో మాట్లాడుతుండగా ఒక్కసారి ఛాతిలో నొప్పి అంటూ కిందపడిపోయాడు. అతన్ని వెంటనే జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా అప్పటికేమృతి చెందాడు. మృతదేహాన్ని మంగళవారం గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు జరిపారు. శంకరయ్య గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టు పనులు చేయగా, సుమా రు కోటి వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పనులు చేసిన బిల్లుల కోసం 2022 నుండి ఇప్పటివరకు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగినా బిల్లులురాక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. బిల్లులు రాలేదనే బెంగతోనే గుండెపోటు వచ్చిందని బంధువులు ఆరోపించారు. మృతునికి భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. బిల్లుల కోసం వెళ్లి శవమై తిరిగి వచ్చాడంటూ కుటుంబ సభ్యుల రోధనలుమిన్నంటాయి. మంగళవారం శంకర య్య మృతదేహానికి కాంగ్రెస్ సీనియర్‌నాయకులు జువ్వాడి కృష్ణారావు,మాజీ ఎంపిపిబాదినేని రాజేందర్ తదితరులునివాళి అర్పించారు.

## వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్ర పరిధిలో అందుబాటులో ఉండాలి

### వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో అధిక వర్షపాతం కురుస్తున్న నేపథ్యంలో నీటి నిల్వలు ఉండకుండా ప్రతి గ్రామం లో ఇంటి పరిసరాలలో ప్రతిరోజు డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ డాక్టర్ రజిత సూచించారు. మంగళవారం తంగళ్ళపల్లి మండలంలోని కెసిఆర్ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలను వైద్యాధికారులతో డెంగ్యూ నివారణ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా జ్వరం వచ్చిన వెంటనే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి చికిత్స అందించాలని అన్నారు. వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్ర పరిధిలోనే అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, రాపిడ్ రెస్పాన్స్ టీం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగు లక్ష్య సాధనకు కృషిచేయాలి

## కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్‌పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. జిల్లావ్యాప్తంగా ఈ యేడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు మండల వ్యవసాయాధికారులు ఏఈఓలకు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారిగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో లాభదాయకమైన ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 5630 ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు జరిగిందని ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్‌పామ్ గెలలు కోతకు వచ్చాయని తెలిపారు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు నేరుగా




పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలను అందిస్తోందన్నారు. ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత దిగుబడులు ప్రారంభమవుతాయని **30** సంవత్సరాల పాటునిరంతర ఆదాయాన్ని ఇస్తుందని, కోతులు ముట్టని, పందుల బెడద, దొంగల బెడద లేని తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్‌పామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కలకు 90 శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తుందని రైతు కేవలం ఒక ఎకరానికి 1000 ల చొప్పున జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, నిజామాబాద్ పేరిట డిడి చెల్లిస్తే 50 మొక్కజొన్న, జొన్న, పసుపు, కూరగాయలు, సోయా వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ.4200ల చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తారని వివరించారు. చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు విస్తీర్ణమున్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులైతే 100 శాతం రాయితీ, 5 ఎకరాల పైబడి విస్తీర్ణంలో సాగు చేసే వారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. ఈ విషయాలను రైతులకు అర్థమయ్యేలా తెలియజేస్తూ లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖాధికారి శ్రీనివాస్, ఫ్రీ యూనియన్ కంపెనీ ప్రతినిధులు, అన్ని మండలాల ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయి,గౌడ సంఘం నాయకులు పొన్నం నారాయణ గౌడ్, వేణు గౌడ్, రవీందర్, లింగగౌడ్, సత్యనారాయణ, గణేష్‌గౌడ్, లవకుమార్, వెంకట్,నర్సగౌడ్,తో పాటు జిల్లా పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### ముధోల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

**ప్రజాపక్షం/ముధోల్ :** తానూర్ మండలంలోని భోసి గ్రామంలో గల వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ముధోల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్సై రౌఫ్ ఖాన్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజానీకానికోసం దొరల పాలనపై ఉక్కు పాదం మోపి పోరాడిన మహనీయురాలి విగ్రహం ధ్వంసం చేయడం సిగ్గుచేటన్నారు. మహనీయుల త్యాగాలు మరిచి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం అవమానీయమని పేర్కొన్నారు. విగ్రహం ధ్వంసానికి పాల్పడిన వారు ఎంతటివారైన విడిచిపెట్టకుండా త్వరలోనే నిందితులను పట్టుకుని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. యువజన సంఘం అధ్యక్షుడు అనిల్, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, సభ్యులు అజయ్, రాజ్, శివకుమార్, రాజ్, జయంత్, కార్తీక్ పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై రాసిన పాట విడుదల అభినందనీయం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సీజనల్ వ్యాధులపై రాసిన పాట విడుదల అభినందనీయమని వైద్యారోగ్య శాఖ అధికారిని బి.రాజశ్రీ అన్నారు. మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కోసం వ్రాసిన పాటను జిల్లా వైద్యారోగ్యాధికారిని రాజశ్రీ చేతుల మీదుగా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కోసం రాసిన పాట ద్వారా చాలా బాగుందని హర్షం వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ పాటను వినిపించి ప్రతి ఆశ కార్యకర్త అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా పాట రాసిన డిప్యూటీ డెమో నాగలక్ష్మి పాట పాడిన స్వామి సులోచన ఈ పాటకు నృత్యాన్ని చేసిన ఆశా కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, డిఎస్ఓ నాగరాజు, ఎఓ రాజేశ్వర్, ఘనపూర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, వినయ్, సూర్యనారాయణ, నాగరాజు, సందీప్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌కు ప్రత్యేక బస్సుల కోసం వినతి

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మోక్ష గణపతి ఉత్సవాలు సందర్భంగా ముధోల్ నుండి నందిపేట,అర్లి చెక్క నుండి అబ్దుల్లాపూర్ వరకు రోజుకు రెండు ట్రిప్పులు చొప్పున నడిపేందుకు బైంసా డిపో మేనేజర్ గవిన్నవించడంతో డిపో మేనేజర్ అందుకు సానుకూలంగా స్పందించి బస్సులు నడిపేందుకు ఒప్పుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణారెడ్డి మాజీ ఎంపీటీసీ ఇంద్ర గంగాధర్ గ్రామ విడిసి సభ్యులు పాల్గొన్నారు.

# మాటేగంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలము మాటేగాం గ్రామంలో మంగళవారం బైంసా డాక్టర్స్ అసోసియేషన్,కృప ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో సంయుక్తంగా,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సికింద్రాబాద్,60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,నియోజకవర్గ పరిధిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో బైంసా డాక్టర్స్ అసోసియేషన్ ముందుంటుందని తెలిపారు.గత ఎన్నో ఏళ్లుగా బైంసా డాక్టర్స్ అసోసియేషన్ పేద ప్రజల మనసులను చురగొంటుందని అన్నారు.రాబోయే రోజుల్లో సైతం ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇండి



యన్ ఆయిల్ కార్పొరేషన్ ఆఫీసర్ మహేష్ మెట్ట,కృప గ్యాస్ ఏజెన్సీ సత్యనారాయణ గౌడ్,డాక్టర్ కాశీనాథ్,డాక్టర్ నగేష్,స్నేహ రెడ్డి,ముత్యంరెడ్డి,రాజారెడ్డి,కుమార్ యాదవ్,మనోజ్,చంద్రశేఖర్ రెడ్డి, నమిత, మాజీ సర్పంచులు లక్ష్మణరావు పటేల్,మధుసూదన్ రెడ్డి, ఆర్.ఎం.సి అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు మోహన్, తుకారం, విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి సిపిడిఒను వెంటనే సస్పెండ్ చేయాలి

### సిఐటియు, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ సిడిపిఓ సరిత అవినీతిపై కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ డి.డబ్ల్యూఓ రసూల్ బి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ,డైరెక్టర్ వెల్ఫేర్ ఆదేశాల మేరకు సిడిపిఓ సరిత పై అభియోగాలు ఎవరెవరు చేశారు.వారిని పిలిపించి క్షుణ్ణంగా విచారణ చేపట్టామని తెలియజేశారు.ఇట్టి నివేదికను పై అధికారులకు అందజేస్తామని అన్నారు. సంఘటన జరిగి సంవత్సరం కావస్తున్నప్పటికీ కాలయాపన చేయడం సరికాదని సిపిఎంఎల మాస్ లైన్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కార్యదర్శి నందిరామయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ విచారణ అధికారిని ప్రశ్నించారు. సిడిపిఓ ప్రతినెల టీచర్లు,ఆయాల దగ్గర ఒక్కొక్కరికి 200 చొప్పున,సెంటర్‌కు ఫ్లెక్సీల పేరుతో వెయ్యి,వేసవి సెలవులలో పేరు తో 2000 రూపాయలు వసూలు చేసిన సాక్షాలతో సహా ఉన్నాయనిన ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్,కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఆగస్టు 15వ



తారీఖున ఉత్తమ సిడిపిఓగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఇలాంటి సిడిపిఒపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని నందిరామయ్య, బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్,మండల కార్యదర్శి నాగలి నర్సయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి,అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షుడు బి.ప్రసాద,అంగన్వాడి టీచర్ రాణి,భర్త రాజన్న,వేసవి సంఘం నాయకులు కే.శ్రీనివాస్,బోసు భూమన్న,రాపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలంటూ పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ధర్పల్లి :** సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద పీఆర్‌టీయు ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు డిమాండ్ చేస్తూ తలపెట్టిన మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించినట్లు వెంకట్ రాజారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మెనిఫెస్టోలో హామీనిచ్చిన విధంగా సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సతీష్‌కుమార్, నరేష్, లింగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రవిరాజ్, ప్రసన్నకుమార్, స్నేహలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వంద శాతం ఎండు గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సారంగాపూర్ హెచ్‌పి పెట్రోల్ పంపు వద్ద 100 గ్రాముల ఎండు గంజాయి పట్టుకున్నట్లు సిఐ స్వప్న తెలిపారు. మంగళవారం డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి ఆదేశాల మేరకు సారంగాపూర్ హెచ్‌పి పెట్రోల్ పంపు వద్ద సిఐ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన సోదాలలో గంజాయి ఆటోలో అక్రమంగా రవాణా చేస్తూ కావల్సిన వారికి విక్రయిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా సోదాలు నిర్వహించగా సయ్యద్ వాసీం వద్ద 100 గ్రాముల ఎండు గంజాయి ఆటోలు దొరికాయని తెలిపారు. అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ కూడా సీజ్ చేసి రవాణా చేస్తున్నందుకు ఆటోను కూడా సీజ్ చేశామని తదుపరి సయ్యద్ వాసీంపై కేసు నమోదు చేసి ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌కు చర్యలకు అప్పగించినట్లు తెలిపారు. ఎక్కడైనా ఎండు గంజాయిరవాణా, అమ్మటం లాంటిది జరిగితే 8712658970 కు తెలియపర్చాలన్నారు. ఈ దాడులలో బి.రాంకుమార్, విష్ణు, అవినాష్, భోజన్న పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం వేలం

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈ నెల 25వ తేది ఉదయం 11గంటలకు ఒక ద్విచక్ర వాహనంను వేలం పాట వేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ సిఐ గుండప్ప ఒక ప్రకటనలో తెలిపారు. టిజి16ఎఫ్‌జి1513 నంబర్ గల ద్విచక్ర వాహనం వేలం వేయబడుతుందని ఎక్సైజ్ శాఖ సిఐ తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 25వ తేదిన మద్యనిషేధ, అబ్కారి స్టేషన్ మోర్తాడ్‌లో హాజరై 25శాతం ఈఎండి చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సిఐ తెలిపారు.

## మంటపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** త్వరలో రానున్న వినాయక చవితిని పురస్కరించుకోని మంటలంలోని ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని భీమ్‌గల్ సిఐ పోన్నం సత్యనారాయణగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హల్‌లో మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ప్రతి గణేష్ మండపాన్ని ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు.మండలంలో సుమారు 400 గణపతులు ఏర్పాటు చేస్తారని అన్నారు.మండపాల వద్దడిజెలు,పటాకులు కాల్చరాదన్నారు.రాత్రి పది గంటలు దాటిన తరువాత లౌడ్‌స్పికర్లు ఉపయోగించరాదని,మండపాలను రోడ్లపై కాకుండా కాలి స్థలాలలో ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తాశీల్దార్ షబ్బీర్,ఎస్‌ఐ సంజీవ్,మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్,సర్వసమాజ్ కమిటి అధ్యక్షుడు నీలం రవి మండపాల నిర్వాహకులు తదితరలు పాల్గోన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎంపిడిఒ అల్లాడి వనజ

ప్రజాపక్షం/కుంటాల : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అల్లాడి వనజ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో భోజనం నాణ్యత,వంట గది పరిశుభ్రతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్వచ్ఛమైన మంచినీటిని మాత్రమే వాడాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఆమె వెంట ప్రిన్సిపల్ ఎత్రజ్ రాజు, ఏపీవో గట్టుపల్లి నవీన్, పంచాయతీ కార్యదర్శి రాజబాపు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన పింఛన్ల కోసం కరపత్రాల పంపిణీ ఎమ్మార్పిఎస్ నాయకులు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని గడ్ చందా,భామిని,కాండ్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.ఎస్పి నాయకులు గ్రామాల్లో తిరిగి నూతన పింఛన్లు రావడం కోసం కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పింఛన్లు వికలాంగులకు,వృద్దులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, బీడి కార్మికులకు, గీత కార్మికులకు, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈ నెల 22న సురలోకా గార్డెన్ లో మందకృష్ణ మాదిగ రానున్నారని మండల ప్రజలు రావాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి స్టేట్ ప్రెసిడెంట్ కార్తిక్ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్పీ సాయి చందు జిల్లా అధికార ప్రతినిధి కన్నడ సాయి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నందకుమార్ తుకారాం జిల్లా కన్వీనర్ మహేశ్వర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాలకు పూర్తిస్థాయి వసతులుండాలి

### కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** లక్షల నిధులతో నిర్మించిన భవనాలకు చిన్నపాటి సదుపాయాలు కల్పించడంలో జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రభుత్వ భవనాలకు పూర్తి స్థాయి వసతులు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎడపల్లి మండలంలోని జైతాపూర్, ఠాణాకలాన్ గ్రామాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన ప్రభుత్వ కార్యక్రమాల అమలును పర్యవేక్షించారు. ముందుగా జైతాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూర్బన్ పథకం కింద కొత్తగా నిర్మించిన దవాఖాన భవనానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడాన్ని గమనించి, వెంటనే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. లక్షల నిధులతో నిర్మించిన భవనాలకు చిన్నపాటి సదుపాయాలు కల్పించడంలో జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా, కొత్తగా నిర్మించే అన్ని ప్రభుత్వ భవనాలకు పూర్తి స్థాయి వసతులు ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఠాణాకలాన్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోదామును తనిఖీ చేశారు. గోదాములో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా లేదా ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవ సరాలకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# వారంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

### జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిర్మాణాలు పూర్తైన ఇందిరమ్మ ఇండ్లను వారం రోజుల్లో ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడుతామని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తైన ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. మంగళవారం అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తో కలిసి కలెక్టర్ ఈ ఇళ్లను తనిఖీ చేశారు. జైతాపూర్ గ్రామంలో మొత్తం 74ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, వాటిలో 15ఇళ్లు పూర్తిగా పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో ఇంటిని స్వయంగా పరిశీలించి, తుది దశలో ఉన్న చిన్నపాటి పనులను వెంటనే పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అన్ని వసతులు కల్పించాలని ఆదేశం...నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లకు బిల్లుల చెల్లింపులపై కలెక్టర్ ఆరా తీయగా లబ్ధిదారులు చివరి విడతగా రూ.లక్ష రావాల్సి ఉందని తెలిపారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతేగాకుండా ఇళ్లకు విద్యుత్, మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి కనీస వసతులను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని ట్రాన్స్ కో ఏఈ ముక్తార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, రాకేష్‌లను ఆదేశించారు. ప్రారంభోత్సవం నాటికి ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే, ఇళ్ల ఆవరణలో ఖాళీ స్థలం ఉంటే పూలు, పండ్ల మొక్కలు నాటాలని సూచించారు.

**అర్హులైన వారికి అవకాశం..** నిర్మాణాలను ప్రారంభించని వారి స్థానంలో అర్హులైన ఇతర లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణం కోసం అనవసరంగా అప్పులు చేసి ఇబ్బందుల్లో పడకూడదని లబ్ధిదారులకు హితవు పలికారు.

**త్వరలో ప్రారంభోత్సవాలు...**ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో వాటిని ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. జైతాపూర్‌లో పూర్తైన 15ఇళ్లకు వారం రోజుల్లో ప్రారంభోత్సవం చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని లబ్ధిదారులకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ పవన్ కుమార్, నివర్తి, స్థానిక మండల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కందకుర్తిలో అంతరాష్ట్ర బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న గోదావరి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లాలో గత ఐదు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరద ఉధృతితో వాగులు వంకలు పొంగిపోర్లుతున్నాయి. గోదావరి ఎగువ భాగంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతోంది. గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుతూ ఉండటంతో రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద గల అంతరాష్ట్ర వంతెన పై నుంచి గోదావరి నది ప్రవహిస్తుంది. దీంతో బ్రిడ్జి పై రాకపోకలు బంద్ అయ్యాయి. వరద నీరు కందకుర్తి రామాలయం వెనక వైపు వరకు చేరడంతో పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. గోదావరిలో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశముందని ప్రజలు, రైతులు, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అటువైపుగా వెళ్లొద్దని, చేపల వేటకు సైతం వెళ్లొద్దని రెవెన్యూ, పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. గోదావరి బ్రిడ్జి పై నుంచి ప్రవహిస్తుండటంతో ఆ దృశ్యాలను చూసేందుకు జనాలు అక్కడికి చేరుకుంటున్నారు. ప్రయాణికులు, జనాలు అటు వైపుగా వెళ్లకుండా రెంజల్ పోలీసులు చెక్‌పోస్ట్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.





## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### మంత్రి జూపల్లి కృష్ణారావుకు విన్నవించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

**ప్రజాపక్షం/ముధోల్ :** గత వారం రోజులుగా కురుస్తోన్న వర్షాలకు నియోజకవర్గంలోని నష్టపోయిన పత్తి,సోయా పంట రైతులను ఆదుకోవాలని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి విన్నవించారు.మంగళవారం భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో మంత్రి నిర్మల్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో నియోజకవర్గ పరిస్థితులను వివరించారు.లోతట్టు ప్రాంతాల్లో పంట నష్టం,ఇల్లులు కూడా నేలమట్టమవడం,అదేవిధంగా నీటి ప్రవాహానికి రోడ్లు సైతం కోతకు గురయ్యాయని నష్ట వివరాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుని అధికారుల సమన్వయంతో రాబోయే కాలంలో సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కార మార్గం చూపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

**ప్రజాపక్షం/నేరడిగొండ :** అధిక వర్షాలతో మండలంలో నష్టపోయిన రైతులను మంగళవారం బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్,క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి సోయా రైతులెవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నష్టపోయిన రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కన్వీనర్ ఆడే వసంతరావు,రాజు రెడ్డి,సద్దాం, స్వామి, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియాను తరలిస్తే కఠినచర్యలు

### మండల వ్యవసాయాధికారి జగదీశ్వర్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** యూరియాను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ మండల వ్యవసాయాధికారి జగదీశ్వర్ హెచ్చరించారు.మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఆటో,టాక్సీ,తదితర ప్రైవేట్ వాహనాల డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించి అక్రమ యూరియా తరలింపు పట్ల అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ ఆటోలే జీవనాధారంగా బ్రతుకుతున్న డ్రైవర్లు అక్రమంగా యూరియాను తరలించి సమస్యలను కొనితెచ్చుకోవద్దని అన్నారు.డ్రైవర్లు జీవనాధారం కోల్పోగా,కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.యూరియా,డీఏపీ ని సరిహద్దు జిల్లాలకు తరలించిన వాహనాదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్,ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి సిఐ పరామర్శ

**ప్రజాపక్షం/చిట్యాల:**చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ బుర్ర చక్రపాణి, బుర్ర దేవేందర్ గౌడ్ తండ్రి అయిన బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గు మల్లేష్ యాదవ్ చక్రపాణి, దేవేందర్ లను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుర్ర రఘు బుర్ర నాగరాజు సింగిల్ విండో డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ నూతన ఎస్ఐగా రాజేష్ బాధ్యతలు

**ప్రజాపక్షం/రేగొండ :**మండల నూతన ఎస్సైగా కే.రాజేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేసిన సందీప్ కుమార్ భూపాల్ పల్లి విఆర్ కు బదిలీ అయ్యారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐగా విధులు నిర్వహించిన కే.రాజేష్ బదిలీపై రేగొండకు వచ్చారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశాల మేరకు మంగళవారం రేగొండలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పనిచేస్తానని అన్నారు. ప్రజలు తనకు సహకరించాలని కోరారు. నేరాల నియంత్రణలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

## కాళేశ్వరం ఆలయ ఉద్యోగి డిప్యుటేషన్‌పై బదిలీ

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న బుర్రి శ్రీనివాస్ ను మంచిర్యాల జిల్లా గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయానికి డిప్యుటేషన్ పై బదిలీ చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో బుర్రి శ్రీనివాస్ పై పలు ఆరోపణలు వైరల్ గా మారి పలు పత్రికలలో వార్త కథనాలు వెలుగు చూసాయి.దీనితో దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి,అసిస్టెంట్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో విచారణ చేపట్టి శ్రీనివాస్ ను డిప్యూటేషన్ పై గూడెంగుట్టకు బదిలీ ఉత్తర్వులు జారీ చేయగా ఆయన స్థానంలో గూడెంగుట్టలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న చంద్రశేఖర్ ను కాళేశ్వరం ఆలయానికి డిప్యూటేషన్ పై బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మహేష్ మంగళవారం సూపరింటెండెంట్ శ్రీనివాస్ ను దేవస్థానం విధుల నుండి రిలీవ్ చేసారు.

## ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మిస్తున్న మోడల్ ఇ ందిరమ్మ గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని పీడీ మధుసూధన్ రాజ్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీఓతో కలిసి పరిశీలించి, మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలని సూచించారు. మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆలస్యంపై కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



# ఫొటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఫొటోలను సమాజానికి అందిస్తున్న ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు సూర్నం రామనర్సయ్య, జిల్లా కేబినేట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్.నాగవాణి, సేవా తరుణి జోన్ చైర్‌పర్సన్ వజినపల్లి దీప అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు, లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండల ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ జెండాను మండల అధ్యక్షులు మేరుగు కరుణాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక చిత్రంతో చెప్పవచ్చని, చిత్రానిది విశ్వభాష అని పేర్కొన్నారు. ఆర్థికంగా చితికిన ఫొటో, వీడియో గ్రాఫర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి నాగేంద్రాచారి, మండల గౌరవ అధ్యక్షులు మాచర్ల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల రవి, మండల కోశాధికారి పస్తం సాయికిరణ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ క్రిష్ణప్రసాద్, మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు సురేశ్, మండల ఉపాధ్యక్షులు పవన్, సీనియర్ ఫొటోగ్రాఫర్స్ ,సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు గోపాల్, జూయిర్ సెక్రటరీ బోనగిరి శంకర్, సేవా తరుణి కార్యదర్శి పద్మావతి, కుమార్‌రెడ్డి, విజయ, విమల, వరలక్ష్మి , లయన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్ర రాజకీయాలతో బెదిరించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు

**ప్రజాపక్షం/చిట్యాల:**కుట్ర రాజకీయాలతో పంచిక మహేష్ యాదవ్ పై ఇతర పార్టీల నాయకులను పులి తిరుపతిరెడ్డి,అంజిరెడ్డిలు బెదిరించి దాడులు చేయడం రాజకీయంగా ప్రజాస్వామ్య పద్ధతి కాదని బిజెపి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం లోని కాల్వపల్లి గ్రామాని మంగళవారం బిజెపి నాయకులు సందర్శించి పంచిక మహేష్ యాదవ్ పై ఈనెల 15న జరిగిన దాడి గురించి గ్రామస్తు లైన కొందరిని కలిసి జరిగిన దాడి విషయాన్ని తెలుసుకొని బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ కాల్వపల్లి గ్రామానికి చెందిన పంచిక మహేష్ యాదవ్ వారి కుటుంబం పై జరిగిన ఈ దాడి వెనుక పులి తిరుపతి రెడ్డి, పులి అంజిరెడ్డి అనుచరులే ఉన్నారని స్పష్టమవుతోందని, వారే కుట్ర పన్ని, తమ అనుచరులను ప్రేరేపించి బీజేపీ కార్యకర్త పంచిక మహేష్ యాదవ్ కుటుంబంపై దాడి చేయించారని తెలిపారు. వారి వ్యక్తిగత స్వార్థం కోసం, రాజకీయ స్వ లాభాల కోసం గ్రామంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడే ధైర్యం లేక భయపడి ఇలాంటి పిరికిపంద క్రూర చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాడికొండ రవికిరణ్, చిట్యాల, మండలాల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్,నాగరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి సుదగాని శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకుడుచెక్క నర్సయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,అశోక్ చారి,బిస్కుల రవి, ఎర్ర రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారించాలి

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో బ్రాహ్మణపెల్లి ఆరోగ్య కేంద్రంలో ఆశాలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అందరికి ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే 18 వేలు పిక్స్ వేతనం ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అమలు చేయాలనీ ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాడె శ్రావ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై నెల పరితోషికాలకు బడ్జెట్ లేదని ఇంత వరకు పారితోషికాలు వేయకుండా ఆశా కుటుంబాలను ఇబ్బందులు చేయడం సమంజసం కాదని ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మడే శ్రావ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బ్రాహ్మణపల్లి పీహెచ్‌సి ముందు ఆశాలతో ధర్నా చేసి మెడికల్ అధికారి నిఖిల్ కుమార్ కి వినతిపత్రం ఇచ్చి ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తక్షణమే ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే 18 వేలు పిక్స్ వేతనం ప్రకటించాలని, ఈఎస్ఐ పీఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్నా 6 నెలల పి అర్ సి తక్షణమే విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికి అయినా ఆశాల సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి తో మంత్రి సీతక్క ఆశాల సమ్మేళనం ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఆశాల సమస్య లపైన ప్రజా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సమ్మె తప్పదని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు మేడారం సమ్మక్క సారక్క స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఆశాలకు మడే శ్రావ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నలిని స్వరూప, అమరావతి రాణి, విజయ, కృష్ణవేణి, మేఘన, పూలమ్మ, నాగమణి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మంగపేట:**రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మంగళవారం రోజున మంగపేట మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యర్యంలో ములుగు ఎస్ఈ మధుసుధన్ ని మర్యాద పూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ములుగు జిల్లా కేంద్రం నుండి మంగపేట మండలం సుమారుగా 90 కిలోమీటర్లు దూరంలో వున్నది ఈ యొక్క మండలం మన జిల్లాలోనే పెద్ద మండలంగా 25 గ్రామ పంచాయతీలతో కూడి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా సరిగా కరెంట్ రాకపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున రాజుపేటకు సెక్షన్ ఎఇని స్టాఫ్ ను ఏర్పాటు చేయాలి. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో కాలిగా వున్నా పోర్మెన్ లైన్ ఇన్స్పెక్టర్ లైన్మెన్ అసిస్టెంట్ లైన్మెన్ జూనియర్ లైన్మెన్ ఆపరేటర్ లను త్వరగా రిక్రుమెంట్ చేయాలి.

అదే విధంగా రామచంద్రునిపేట, తక్కెళ్ళ గూడెం, నిమ్మగూడెం, చింతకుంట, దోమేడ, తిమ్మాపూర్, కొత్త చీపురుదుబ్బ, గ్రామాలు కలుపుకొని కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి. మల్లూరు గ్రామం నుండి నర్సింహాసాగర్ గ్రామం లో ఇదవరకు వున్నా పాత లైన్ మళ్ళీ కలపాలి అని ఎస్ఇ కి వినతి పత్రంను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బృందం ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఇపులుసం నాగేశ్వరావు, ఎఇకృష్ణారావు, జిల్లా ఆర్టిఐ చైర్మన్ , జిల్లా అధికార ప్రతినిధి , జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి, పూజారి సమ్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేట్టిపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, బూర్గుల సతీష్, బాసరికానీ హరికృష్ణ లక్ష్మీపతి తదితరులు హాజరయ్యారు.

## అడివి పందిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వన్యప్రాణి అయిన అడవి పందిని ఇద్దరు వ్యక్తులు పట్టుకుని తరలిస్తుండగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో కానిస్టేబుల్ యుగేందర్, సాయికుమార్ పెట్రోలింగ్ చేస్తుండగా టోల్ గేట్ సమీపంలోని గుట్టల నుండి ఇద్దరు వ్యక్తులు అడవి పందిని పట్టుకుని మండల కేంద్రం మీదుగా తరలిస్తుండగా వారిని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకుని ఫారెస్టు రేంజి ఆఫీసర్ కొండల్‌రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ శోభరాణి, బీట్ ఆఫీసర్ రమేష్‌లకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్టు అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులను పట్టుకుని హింసించిన, చంపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


## మధుకర్‌రెడ్డిని పరామర్శించిన ఝాన్సీరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు :** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన గుర్రాల మధుకర్‌రెడ్డి కుమారుడు సాయి నవనిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గుర్రాల మధుకర్‌రెడ్డి కుమారుడు సాయి నవనిత్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నవనిత్ మృతికిగల కారణాలను అడిగి తెలుసుకొని మధుకర్‌రెడ్డి దంపతులకు ధైర్యం కల్పించారు. పట్టణ కేంద్రంలోని రెండవ వార్డుకు చెందిన సీతమ్మ ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో పట్టణ, మండల నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల జీవితాలు భావితరాలకు ఆదర్శం

సిపిఎంజిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**ప్రజాపక్షం/తొర్రూరు :** కమ్యూనిస్టుల జీవితాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో పెరుమాండ్ల పిచ్చమ్మ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమరజీవి కామ్రేడ్ పెరుమాళ్ల జగన్నాథం, పిచ్చమ్మ జీవితాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి.యాకూబ్, సోమిరెడ్డి, సాంబయ్య, యాకయ్య, సాయిమల్లు, వెంకట్‌రెడ్డి, శ్రీను, రాంమూర్తి, యాకన్న, సారయ్య, సత్యం, మమత, సోమయ్య, క్రాంతి, ప్రమీల, యాకయ్య, పెరుమాళ్ల కుటుంబ సభ్యులు మధుబాబు, తిలక్‌బాబు, లెనిన్ బాబు, జగన్ తదితరులు పాల్గొన్నారు.